## గొరిటలో వైద్య శిబిరం

వంగూరు, ఆగస్టు 10 : మండలంలోని పలు గ్రామాల్లో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరాలను ఎర్పాటు చేసి ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం మండలంలోని ఉమ్మాపూర్‌లో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి గ్రామస్తులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ వర్షాకాలం కారణంగా ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ వెంకట్రాములు, హెల్త్ అసిస్టెంట్ మేషక్‌తోపాటు ఆశ కార్యకర్త ప్రియాంక పాల్గొన్నారు.

***తిమ్మాజిపేటలో..***

తిమ్మాజిపేట, ఆగస్టు 10 : తిమ్మాజిపేట మండలం గొరిటలో శనివారం జాతీయ ఆయూష్ మిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిరియాట్రిక్, వయోవృద్ధుల వైద్య శిబిరం విజయవంతమైంది. శిబిరంలో 50 సంవత్సరాలు పైబడిన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశామని ప్రోగ్రాం ఆఫీసర్ సురేశ్ తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు మంజుల, అజహార్, అహ్మద్, సరిత, సిబ్బంది వెంకటస్వామి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆదివాసీ దినోత్సవం

కొల్లాపూర్, ఆగస్టు 10 : ఆదివాసుల హక్కులను రక్షించేందుకు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆశోక్‌నాయక్, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి శంకర్‌నాయక్ అన్నారు. మండలంలోని ముక్కిడిగుండంలో గిరిజన ఆదివాసీ హక్కుల దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన ఆదివాసుల హక్కులకు భంగం కల్గకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు పేవియా, కిషన్‌నాయక్, రాజు నాయక్, భగత్‌సింగ్, సురేశ్, గణేశ్, సాయికుమార్, చందర్, చంద్రునాయక్ పాల్గొన్నారు.

## శనైశ్చరాలయంలో ప్రత్యేక పూజలు

బిజినేపల్లి, ఆగస్టు 10: మండలంలోని వడ్డెమాన్‌లో గల శనైశ్చరాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనేశ్వర స్వామికి నువ్వుల నూనెతో అభిషేకాలు, జిల్లేడు పూలు, నల్లటి వస్త్రాలు, నువ్వులతో పూజలు చేసి దోషాలను తొలగించాలంటూ వేడుకున్నారు. అనంతరం నందీశ్వరాలయంలో శివలింగానికి పంచామృతాభిషేకాలు, అర్చనలు, రుద్రాభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు విశ్వనాథశాస్త్రీ, శాంతకుమార్, ఆలయ చైర్మన్ గోపాల్‌రావు, ప్రభాకర్, పుల్లయ్య, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.



శనైశ్చరుడికి పూజలు చేస్తున్న భక్తులు

## విద్యార్థులు విద్యలో రాణించాలి



విద్యార్థులకు జామెట్రీ బాక్సులు అందజేస్తున్న వేణుగోపాల్‌యాదవ్

కోడేరు, ఆగస్టు 10 : విద్యారంగానికి ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తున్నదని, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని రాణించాలని ఎన్‌వీ ఫౌండేషన్ చైర్మన్ వేణుగోపాల్‌యాదవ్ సూచించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు జన్మదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ విద్యానిలయంలో విద్యార్థినులకు శనివారం కథల పుస్తకాలు, జామెట్రీ బాక్సలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కవిత, మాజీ ఉపసర్పంచ్ రాములుయాదవ్, నాయకులు దశరథం, కురుమయ్య, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

















